దుమాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న బండి సంజయ్

పేదలకు నాణ్యమైన విద్య

■ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా ■ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ■ దుమాల, మరిమడ్ల స్కూళ్ల పరిశీలన

ఎల్లారెడ్డిపేట/ కోనరావుపేట, సెప్టెంబర్ 19: ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో గిరిజన విద్యార్థులందరికీ కార్పొరేట్‌కు దీటుగా నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలను అందిస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట దుమాల ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ పాఠశాలను, కోనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య గురుకుల స్కూల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల మాట్లాడారు. దేశవ్యాప్తంగా 728 ఏకలవ్య రెసిడెన్షియల్ స్కూళ్లు మంజూరు చేయగా, ప్రస్తుతం 410 స్కూల్స్ ఏర్పాటై విద్యాభోదన కొనసాగుతోందని చెప్పారు. అందులో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కోనరావుపేట మండలం మరిమడ్ల, ఎల్లారెడ్డిపేట మండలం దూమాలలో ఏర్పాటు చేసి మెరుగైన విద్యను అందిస్తున్నామని చెప్పారు. ఏకలవ్య గురుకులాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు వచ్చానని, అధికారులు, విద్యార్థులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నానని, అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఇక్కడ ఆర్సీవో జానునాయక్, డీఈవో రమేశ్‌కుమార్, ప్రత్యేకాధికారులు లక్ష్మీరాజం, భారతిరాందాస్, అర్డీవోలు రాజేశ్వర్, రమేశ్, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్ఎస్ యాదవ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, సెస్ వైస్ దేవరకొండ తిరుపతి, తహసీల్దార్ విజయ్‌ప్రకాశ్‌రావు, ఎంపీడీవో శ్రీనివాసమూర్తి, ఎంఈవో రఘుపతి, నేతలు గోట్టి రాంచంద్రం, గోపాడి సురేందర్‌రావు, మిర్యాలకర్ బాలాజీ, పల్లం అన్నపూర్ణ పాల్గొన్నారు.

వాష్‌రూమ్స్ లేవు.. టాయిలెట్లలో నీళ్లు రావు

కోనరావుపేట: 'భోజనం బాగుండడం లేదు. అన్నంలో రోజూ రాళ్లు వస్తున్నయి. వాష్ రూమ్స్‌లేవు. టాయిలెట్స్‌కు నీటి సరఫరా జరుగడం లేదు. ఆటలు ఆడించేందుకు పీఈటీ లేరు. ఆట వస్తువులే లేవు' అని కోనరావుపేట మండలం మరిమడ్ల ఏకలవ్య గురుకుల విద్యార్థులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌తో మొరపెట్టుకున్నారు. గురువారం పాఠశాలను బండి సంజయ్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి సందర్శించారు. ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో ముచ్చటించారు. సమస్యలను అడిగి తెలుసుకోగా, విద్యార్థులు తమ బాధలు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి స్పందించారు. సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే ఇక్కడికి వచ్చానని, త్వరలోనే మీ ఇబ్బందులన్నీ దూరమవుతాయని భరోసా ఇచ్చారు. అనంతరం స్కూల్లో టాయిలెట్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఎల్లారెడ్డిపేట దుమాల ఏకలవ్య మాడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించగా, టాయిలెట్ల సమస్య ఉందని, వెంటనే పరిష్కరించాలని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కోనరావుపేట మరిమడ్ల ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలో 20 ఏండ్లుగా విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని కోరుతూ మంత్రి బండి సంజయ్‌కి పాఠశాలలో పనిచేసే ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు రజిత, సంతోష్, గణశ్, మహేందర్ ఉన్నారు.

మెడికల్ కళాశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో ఆఫీసర్ల నియామకం

కలెక్టరేట్, సెప్టెంబర్ 19 : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ల నియామక ప్రక్రియ చేపట్టారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన సిరిసిల్లలోని మెడికల్ కళాశాలలో ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్‌కు కాంట్రాక్టు పద్ధతిలో నియామకం చేపట్టగా, 19 మంది హాజరయ్యారని అధికారులు వెల్లడించారు. కాంట్రాక్టు పద్ధతిన కళాశాలలో 69 పోస్టులు ఖాళీ ఉండగా, 19 మంది హాజరయ్యారు. కాగా, కమిటీ ఆధ్వర్యంలో 2 ప్రొఫెసర్లు,1 అసోసియేట్ ప్రొఫెసర్లు,10 అసిస్టెంట్ ప్రొఫెసర్, 6 సీనియర్ రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ల నియామకమైందన్నారు. ఇక్కడ జిల్లా వైద్యాధికారి వసంతరావు, ప్రిన్సిపాల్ జీఎంసీ, లక్ష్మీనారాయణ, నీల రాఘవేందర్ పాల్గొన్నారు.

నియామకం చేస్తున్న అధికారులు

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★Shanigarapu Nishika, D/o. Shanigarapu Ganesh, H.No: 4-15, Rudrangi, Rajanna Sircilla Dist. My Daughter Name is Changed as Shanigarapu Junia D/o. Shanigarapu Ganesh.
NTK-333470

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లో సామగ్రి దగ్ధం

గంభీరావుపేట, సెప్టెంబర్ 19 : మండల కేంద్రంలోని బచ్చు కృష్ణమూర్తి ఇంట్లో గురువారం రాత్రి షార్ట్ సర్క్యూట్ సామగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. కృష్ణమూర్తి తన ఇంట్లో కొంత కాలంగా కిరాణా దుకాణం నడిపిస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఇంటికి తాళం వేసి, బంధువుల ఇంటికి వెళ్లగా, గురువారం ఇంట్లో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అక్కడి చేరుకున్న ఎస్ఐ రామ్మోహన్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను ఆర్పివేశారు.

అధిక లోడు లేకుండా సహకరించాలి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 19 : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై అధిక లోడ్ పడకుండా రైతులు సహకరించాలని సెస్ ఏఈ పృథ్వీ గురువారం ఒక ప్రకటనలో కోరారు. బోరు మోటర్ల గ్యారంటీ పీరియడ్ ముగిసిపోతే మరమ్మతులు చేయించుకోవాలని, సెస్ నుంచి సాంక్షన్ లేకుండా బోరు మోటరు ఉపయోగిస్తే ట్రాన్స్‌ఫార్మర్‌పై లోడు పడుతుందన్నారు. అలాగే ఆటో స్టాటర్లుంటే వెంటనే తొలగించి కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఎస్జీఎఫ్ క్రీడలు ప్రారంభం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 19 : బండలింగంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ క్రీడలు గురువారం ప్రారంభమయ్యాయి. గురువారం ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలను అండర్-14, అండర్-17 బాల, బాలికలకు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు రూ.12 వేల ప్రోత్సాహకాన్ని జంగ అంజిరెడ్డి అందజేశారు. ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, బాలచందర్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

చిన్నలింగాపూర్‌లో ఈజీఎస్ గ్రామసభ

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 19 : తంగళ్లపల్లి మండలం చిన్నలింగాపూర్‌లో గురువారం ఈజీఎస్ గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఈజీఎస్‌లో నిర్వహించిన పనులపై సామాజిక తనిఖీ చేశారు. ఈ నెల 21న తంగళ్లపల్లి మండల పరిషత్‌లో మూడో విడుత సామాజిక తనిఖీ నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామాల వారీగా సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నారని ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు.

అరెస్టులు అప్రజాస్వామికం

■ మండిపడ్డ బీఆర్ఎస్ నాయకులు
■ సర్కారుకు వ్యతిరేకంగా నినాదాలు

వేములవాడ /రుద్రంగి/కోనరావుపేట /చందుర్తి /ముస్తాబాద్ /ఎల్లారెడ్డిపేట /సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 19 : రైతు రుణమాఫీ చేయలేదని, రైతుల పిలుపుమేరకు ప్రజా భవన్ ముట్టడి నేపథ్యంలో తంగళ్లపల్లి మండలంలో బీఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్టులు చేశారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్యలను వారి నివాసాలకు వెళ్లి, అదుపులోకి తీసుకున్నారు. అదే విధంగా జిల్లెల్లలో జిల్లా సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు మాట్ల మధు, బీఆర్ఎస్ నేత అబ్బాడి అనిల్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని, ఠాణాకు తరలించారు. అక్రమ అరెస్టులు అప్రజాస్వామ్యకమని వారు పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని, ఇప్పటికైనా రుణమాఫీ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎల్లారెడ్డిపేట మండలంలో బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి, సెస్ మాజీ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డిని అరెస్టు చేశారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో నాయకులను అరెస్టులు చేసి, స్టేషన్‌కు తరలించడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మండిపడ్డారు. మండల కేంద్రంలో పలువురిని పరామర్శించడానికి వెళ్లిన ఆయన మాట్లాడారు. రైతు సంఘాల నాయకులతో పాటు మద్దతు ఇచ్చిన బీఆర్ఎస నాయకులను అక్రమంగా అరెస్టుచేసి పోలీసు స్టేషన్లలోకు తరలించడాన్ని పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంతకు ముందు తిరుమల నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్న బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామిని పరామర్శించారు. మాజీ సర్పంచ్ నర్సయ్య, నాయకులు ఆనంద్‌రావు, ఎండీ జాంగీర్, గణేశ్, బద్దిపడిగె బాల్‌నర్స ఇన్నారు. చందుర్తి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకులు అరెస్టు చేశారు. ప్యాక్స్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ అబ్రహం, మాజీ ఎంపీటీసీ పెగ్గర్ల రమేశ్ రావు, మాజీ కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్ బీఆర్ఎస్ నాయకులు బైరగోని రమేశ్‌ను అరెస్టు చేశారు. కోనరావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, కొలనూర్ సింగిల్ విండో చైర్మన్ సంకినేని రామ్మోహన్ రావు, మాజీ సర్పంచ్ వంశీకృష్ణరావు ఉన్నారు.



చందుర్తి : పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు

రుద్రంగి మండలంలోని బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి అన్నారు. అరస్టయిన వారిలో బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు దయ్యాల కమలాకర్, నాయిని రాజేశం, నాయకులు మాడిశెట్టి ఆనందం ఉన్నారు. వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అక్రమ అరెస్టు చేశారు. ఇందులో మాజీ జడ్పీటీసీ మ్యాకల రవి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్, కౌన్సిలర్ సిరిగిరి రామ్ చందర్, నాయకుడు వీ శ్రీకాంత్ గౌడ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, కౌన్సిలర్ జోగిని శంకర్ చేరుకొని వారికి మద్దతుగా నిలిచారు. ప్రజా పాలనలో అరెస్టులు, నిర్బంధాలు ఉండవని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు ప్రజా సమస్యలపై భయపడుతూ నాయకులను ముందస్తు అరెస్టులు చేస్తున్నారో ప్రజలకు బహిర్గతమైందని నాయకులు వెల్లడించారు.

ప్రజా ఉద్యమంపై సర్కారు నిర్బంధం మోపింది. రైతన్నకు మద్దతిచ్చిన బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసింది. ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని ప్రజా భవన్ ముట్టడికి వెళ్తారనే కారణంతో నేతలను ముందస్తుగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీనిపై బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. అరెస్టులు అప్రజాస్వామికమని ఖండించారు.

ముస్తాబాద్ పోలీసుల అదుపులో నాయకులు

ముస్తాబాద్ : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

కోనరావుపేట : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 19 : మండలంలోని అనంతగిరి ముత్యాల పోశమ్మ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండలంలోని అనంతగిరి గ్రామంలోని ముత్యాల పోశమ్మ ఆలయంలో రెండు రోజులుగా జరుగుతున్న 5వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటానన్నారు. ఈ ప్రాంతం అంతా పర్యాటక కేంద్రంలా తయారు చేయడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, నాయకులు ఐరెడ్డి మహేందర్ రెడ్డి, అంతగిరి వినయ్, పసుల వెంకట్, కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

వేములవాడ రూరల్/రుద్రంగి, సెప్టెంబర్ 19 : పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అంగన్‌వాడీ ఉపాధ్యాయులు సూచించారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం చిన్నారులకు, మహిళలకు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు రాజేశ్వరి, విజయ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. వేములవాడ రూరల్ పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ విక్రమ్ ఆధ్వర్యంలో గర్భిణీ, బాలింతలు, కిశోరబాలికలకు రక్త పరీక్షలు చేశారు. పౌష్టికాహారం తీసుకవోవడంతో కలిగే లాభాలను వివరించారు. సూపర్ వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్ వాణిశ్రీ, విజయ, ఎన్ఎంలు పాల్గొన్నారు.

రుద్రంగిలో వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీలు, మహిళలు.

ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సవరిస్తాం

చందుర్తి సెప్టెంబర్19 : ఓటర్ జాబితాలో తప్పులు ఉంటే సవరిస్తామని ఇన్‌చార్జి ఎంపీడీవో నటరాజన్ సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రచురితమైప గ్రామ పంచాయతీ ఓటర్ జాబితాపై ఏమైన అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సవరిస్తామన్నారు. ఈ సమావేశంలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు చిర్రం తిరుపతి, బత్తుల కమలాకర్ పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో మార్పులపై సమావేశం

రుద్రంగి: పంచాయతీ ఎన్నికల కోసం ఓటరు జాబితాలో చేయాల్సిన మార్పులు, చేర్పులపై మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి ఎంపీడీవో నటరాజ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సవరణలో భాగంగా కొత్త ఓటరు నమోదు, జాబితాలో సవరణ, మార్పు, చేర్పులు, జాబితాలో చనిపోయిన వారి పేర్లును, ఇతర ప్రాంతాలకు వెళ్లిర వారి పేర్లను తొలగింపు వంటివి ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీవో సుధకార్, నాయకులు దేగవత్ తిరుపతి, ఎర్రం గంగనర్సయ్య, మనోహర్, వెంకటేశ్, అనిల్ పాల్గొన్నారు. వేములవాడ రూరల్: వేములవాడ రూరల్ మండల రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో శ్రీనివాస్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు పార్టీల నాయకులతో మాట్లాడుతూ ఇప్పటికే ఓటర్ జాబితాను ఆయా గ్రామ పంచాయతీలో ప్రకటించామన్నారు. ఓటర్ జాబితలోని తప్పుఒప్పులపై ఫిర్యాదు చేయవచ్చన్నారు. పార్టీ నాయకులు గొస్కుల రవి, శ్రీనివాస్, తిరుపతి, వెంకటేశం, అశోక్ తదితరులు ఉన్నారు.

రుద్రంగి : మాట్లాడుతున్న ఎంపీడీవో నటరాజ్

చంద్రంపేట పాఠశాల బీఆర్ఎస్వీ పరిశీలన

సిరిసిల్ల రూరల్, సెప్టెంబర్ 19 : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేట ప్రభుత్వ పాఠశాలను గురువారం బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నేత కంచర్ల రవిగౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనుప్రకారం మధ్యహ్నం భోజనం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా నాయకులు మట్టె శ్రీనివాస్, కోడం వెంకటేశ్, నరేశ్, భాను సాయి, తిరుపతి, శ్రీనివాస్, అరవింద్ ఉన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకుడు రవిగౌడ్

ఎస్జీఎఫ్ క్రీడలు ప్రారంభం

ఎస్జీఎఫ్ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 19 : మండలంలోని నూకలమర్రి గ్రామంలో ఎస్జీఎఫ్ క్రీడలు ప్రారంభమయ్యాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డీ సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో క్రీడల్లో పాల్గొని జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఎస్జీఎఫ్ క్రీడల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు జరుగుతున్నాయన్నారు. మండల ఎస్జీఎఫ్ కన్వీనర్ రమేశ్, వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి, రవీందర్‌రావు, హామిద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కృష్ణప్రసాద్‌కు డాక్టరేట్

వేములవాడ రూరల్, సెప్టెంబర్ 19 : వేములవాడ అగ్రహారం డిగ్రీ కళాశాలో ఉపన్యాసకుడు ఎస్ కృష్ణప్రసాద్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్‌ను పొందినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కృష్ణప్రసాద్ ఉస్మానియా యూనివర్శిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రామాదేవుడు వద్ద ప్రెటోస్కోపిక్ స్టడీస్ ఆన్ ఆల్కలైన్ ఎర్త్ ఆక్సైడ్ మిక్స్‌డ్ ఆల్కలీ టెట్రా బోరెట్ గ్లాసెస్ అనే అంశంపై పరిశోధన చేయగా, డాక్టరేట్ లభించిందన్నారు. కృష్ణప్రసాద్‌ను ప్రిన్సిపాల్ శంకర్, వైస్ ప్రిన్సిపాల్ లావణ్య, శోభారాణి, నర్సయ్య, శ్రీధర్‌రావు గురువారం అభినందించారు.

బీఆర్ఎస్ కార్యకర్త మృతికి ఆగయ్య నివాళి

గంభీరావుపేట, సెప్టెంబర్ 19 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త బరిగెల బాలకృష్ణ మృత దేహానికి జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. బాలకృష్ణ 45 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తగా బాలకృష్ణ అందించిన సేవలను స్మరించుకున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపగారి వెంకటస్వామిగౌడ్, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, వెంకట్‌యాదవ్, లింగం, మల్లేశం, రత్నాకర్, తదితరులున్నారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

వీర్నపల్లి, సెప్టెంబర్ 19 : మండలంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సెస్ చైర్మన్‌ను చిక్కాల రామారావును మండల నాయకులు కోరారు. ఈ మేరకు సెస్ కార్యాలయంలో చిక్కాలను కలిసి వినతిపత్రం అందజేశారు. మద్దిమల్ల, వన్‌పల్లిలో నూతన సబ్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. మండల కేంద్రంలో డబుల్ రోడ్డు నిర్మాణ పనుల్లో విద్యుత్ స్తంభాలను సరిచేయాలని విన్నవించారు. ఇక్కడ సెస్ డైరెక్టర్ మల్లేశం, బంజార సంఘం జిల్లా అధ్యడు గుగులోత్ సురేశ్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ బోయిని రవి, మాజీ ఎంపీటీసీ మల్లారపు అరుణ్‌కుమార్ ఉన్నారు.

పద్మశాలీలు సంఘటితమైతేనే సర్వతోముఖాభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్సీ ఎల్ రమణ పిలుపు

హిమాయత్‌నగర్,సెప్టెంబర్19: రాష్ట్రంలోని పద్మశాలీలు సంఘటితమైతేనే సర్వతోముఖా భివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ ఎల్ రమణ, రాష్ట్ర ఖనిజ అభివృద్ధి కార్పొరేషన్ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్,అఖిల భారత పద్మశాలీ సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. పద్మశాలీ సంఘం ఎల్‌బినగర్ సర్కిల్ ఆధ్వర్యంలో అక్టోబర్ 20న ఆటోనగర్‌లోని హరిణి వనస్థలి అన న్య ఎకో పార్క్ ఆవరణంలో జరిగే 22వ పద్మశాలీ దసరా మేళాకు తరలి రావాలని వారు పిలుపు నిచ్చారు.ఆ మేళాకు సంబంధించిన బ్రోచర్ ఆవిష్కరణ గురువారం నారాయణ గూడలోని పద్మశాలీ భవన్‌లో జరిగింది. అనంతరం జరిగిన సహ్నాహక సమావేశంలో పద్మశాలీ సంఘం ఎల్‌బినగర్ సర్కిల్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత,మేళా కమిటీ చైర్మన్ కౌకుంట్ల రవితేజతో కలిసి వారు మాట్లాడుతూ పద్మశాలీల ఐక్యతను చాటేందుకు దసరా మేళా ఎంతో దోహదపడుతుందన్నారు. పద్మశాలీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం జగ న్నాథం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాచర్ల రాంచందర్, శివశంకర్, తిరుపతి, సుదర్శన్ పాల్గొన్నారు.

లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డు ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకుందాం

- జిల్లా భవన నిర్మాణ రంగం ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి
- 23న చలో హైదరాబాద్ విజయవంతం చేద్దాం

కలెక్టరేట్, సెప్టెంబర్ 19 : లేబర్ వెల్ఫేర్ సంక్షేమ బోర్డును ప్రైవేటీకరణ కాకుండా కాపాడుకుందామని, ఈ నెల 23న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజన్నసిరిసిల్ల జిల్లా భవన నిర్మాణ రంగం ప్రధాన కార్యదర్శి ఎగమంటి ఎల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డులో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టెండర్ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 1996 చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు ద్వారానే నిధులను కార్మికులకు అందించాలని కోరారు. జిల్లా భవన నిర్మాణ రంగం ప్రధాన కార్యదర్శి ఎగమాటి ఎల్లారెడ్డి, సహాయ కార్యదర్శి గురజాల శ్రీధర్, ఉపాధ్యక్షులు గీస భిక్షపతి, భవ నిర్మాణరంగం నాయకులు ఈసంపల్లి రాజయ్య, సవన్ పెల్లి ప్రభాకర్, ఇల్లందులో నర్సింహులు పాల్గొన్నారు.

సెస్ ఏఈగా కుమారస్వామి బాధ్యతల స్వీకరణ

రుద్రంగి, సెప్టెంబర్ 19: రుద్రంగి మండల నూతన సెస్ ఏఈగా కుమారస్వామి గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం నూతన కుమారస్వామిని సాధరంగా ఆహ్వానించి, శాలువాతో సన్మానించారు. సెస్ ఏఈగా ఇక్కడ విధులు నిర్వర్తించిన మహేశ్ బదిలీ కాగా, సిరిసిల్లలో విధులు నిర్వర్తించిన కుమారస్వామి ఏఈగా బ